మైసిరెడ్డి కుంటలో పూడికతీత పనులు

మైసిరెడ్డికుంటలో పూడికతీత పనులు చేస్తున్న ఉపాధికూలీలు

ఆత్మకూరు(ఎం), మార్చి 22 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మండల కేంద్రంలోని మైసిరెడ్డికుంటలో నెల రోజుల పాటు పూడిక తీత పనులు చేపట్టనున్నట్లు ఏపీఓ రమేశ్ తెలిపారు. శుక్రవారం పనులను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. కుంట లోని మట్టిని రైతులు తమ పొలాల్లోకి వేసు కునేందుకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలి పారు. కుంటలోని మట్టితో భూసారం పెరు గడం వల్ల పంటల దిగుబడి పెరుగుతుంద న్నారు. రైతులు ట్రాక్టర్లు తెచ్చుకుంటే ఉపాధి కూలీలే అందులో మట్టిని నింపుతారని పేర్కొ న్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

మోడల్‌స్కూల్ విద్యార్థులకు చెక్కు అందిస్తున్న దాత శివప్రసాద్

బొమ్మలరామారం, మార్చి 22 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో చదువుతున్న నిరుపేద, అనాథ పిల్లలకు కెమెటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ డాక్టర్ శివప్రసాద్ కస్తూరి శుక్రవారం లక్షరూపాయల చెక్కును అందించారు. పాఠశాలలో చదువుకుంటున్న ధీరావత్ నితిన్, రమావత్ గౌతమి, రమావత్ చరణ్, రమావత్ దేవి ఉన్నత చదువు కోసం ఆయన ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర్చుకో-సంపాందించు-సేవచేయి అనే నినాదంతో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయ డంతో పాటు ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్‌రెడ్డి వుట్కూరి, సతీశ్ గడ్డం, జగన్‌మోహన్‌రావు పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలి

- ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు



పెంచికల్‌పహాడ్‌లో పల్లెప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 22 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సీహెచ్. శ్రీనివాస్‌రావు సూచించారు. మండ లంలోని పెంచికల్‌పహాడ్, రామచంద్రాపురం గ్రామాలను శుక్రవారం ఆయన సందర్శిం చారు. పల్లెప్రకృతి, సంపద వనాల్లో హరిత హారం కార్యక్రమంలో కింద నాటిన మొక్క లను పరిశీలించారు. ఆయా గ్రామ పంచాయ తీల రికార్డులను పరిశీలించాడు. గ్రామాల్లో ఎలాంటి సమస్య తలెత్తినా త్వరితగతిన పరి ష్కరించాలని సూచించారు. ఆయన వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

ఆలయాల నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం



విరాళం అందిస్తున్న శ్రీనివాస్‌గుప్తా

ఆత్మకూరు(ఎం), మార్చి 22 : మండలం లోని కూరెళ్ల గ్రామంలో ఆలయాల నిర్మాణం కోసం స్థానిక సాయి వెంకటేశ్వర రైస్‌మిల్లు యజమాని శ్రీనివాస్‌గుప్తా లావణ్య దంప తులు రూ.3.16 లక్షల విరాళం అందించారు. కార్యక్రమంలో ఆలయాల నిర్మాణ కమిటీ అధ్యక్షుడు గుండా బాలాజీ, ఉపాధ్యక్షుడు మోతె యాదిరెడ్డి, సలహాదారులు రాములు, కమిటీ సభ్యులు స్వామి, సత్యనారాయణ, భద్రయ్య, రమేశ్, సంతోష్ పాల్గొన్నారు.

26న సీపీఎం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం

- పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ జహంగీర్

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

చౌటుప్పల్, మార్చి 22 : ఈ నెల 26న జిల్లా కేంద్రంలోని ఏఆర్ ఫంక్షన్‌హాల్లో సీపీఎం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని కందాల రంగా రెడ్డి స్మారక భవనంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డారు. భువనగిరి ఎంపీ స్థానానికి సీపీఎం పోటీ చేయనున్న నేపథ్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకులు హాజరు కాను న్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ పాషా, బూర్గు కృష్ణా రెడ్డి, గడ్డం వెంకటేశ్, గోశిక స్వామి, అవ్వారు గోవర్ధన్, బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామికి అర్చనలు

భూదాన్ పోచంపల్లి, మార్చి 22 : పట్టణ కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం ఆరాధనలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల యంలో ద్రవిడ ప్రబంధ సేవాకాలం, నివేదన, హారతి, తీర్థ ప్రసాద వినియోగం, పూజలు జరిగాయి. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంకం వినోద్, నాయకులు గునిగంటి రమేశ్ గౌడ్, చెరుకు అంజయ్య, గునిగంటి వెంకటేశం, కుక్క కుమార్, కీర్తి సంజీవ, ధర్మకర్తలు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ అందరి బాధ్యత

- ప్రపంచ నీటి దినోత్సవం

తుర్కపల్లి : అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

తుర్కపల్లి, మార్చి 22 : నీటి సంరక్షణ అందరి బాధ్యత అని పీఎంఎం పాఠశాల కర స్పాండెంట్ పడాల శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్లో శాలో మ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జల వనరుల పరి రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థులతో అవగాహన ర్యాలీ చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 70 శాతం నీరు కలుషితమైందని, పరిశుభ్రమైన నీరులేక ప్రతి ఏడు 2 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు చింతల చెరువు అశోక్, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

జలమే జీవనాధారం

భువనగిరి కలెక్టరేట్, మార్చి 22 : సమస్త జీవరా శికి జలమే జీవనాధారమని, వాటిని వృథా చేయవ ద్దని కోరుతూ మండలంలోని చందుపట్ల అంగన్ వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శించారు. అంగన్‌వాడీ టీచర్ దంతూరి భాగ్యమ్మ ఆధ్వర్యంలో సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులు ఇంటింటికి వెళ్లి నీటి సంరక్షణ, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

24 నుంచి రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల కర పత్రాలను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, ఆలయ కమిటీ సభ్యులు

మోత్కూరు, మార్చి 22: మోత్కూరులో కొలువైన రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత తెలిపారు. శుక్రవారం పట్టణం లోని ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవ కార్యక్రమాల కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 24న ఆదివారం రాత్రి స్వామి వారి కల్యాణోత్స వంతో ఉత్సవాలు ప్రారంభమై ఏప్రిల్ ఒక టిన దోపోత్సవంతో ముగియనున్నట్లు పేర్కొ న్నారు. పట్టణ ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచం ద్రుగౌడ్, సభ్యులు బుర్ర యాదయ్య, ఉయ్యాల అంజయ్య, బొల్లేపల్లి సీతయ్య, బీసు యాదగిరి, మొరిగాల రాజయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, రంగయ్య పాల్గొ న్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సెక్టార్ సూపర్‌వైజర్ పద్మ

భూదాన్‌పోచంపల్లి, మార్చి 22 : గర్భి ణులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవా లని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ పద్మ సూచించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని మహమ్మాయి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నా రులకు అన్నప్రాసన నిర్వహించారు. అనం తరం చిరుధాన్యాలు కొర్రలు, అరికెలు జొన్నలు, రాగుల ప్రాధాన్యతపై వివరిం చారు.

కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ పారి జాత, శోభ, వసంత, జంగమ్మ, శివరాణి, ఉమారాణి, భాగ్య, సువర్ణ, పావని, మనమ్మ, సువర్ణ పాల్గొన్నారు.

శాలివాహన చక్రవర్తి జయంతి

శాలివాహన చక్రవర్తి చిత్ర పటానికి పూలమాల వేస్తున్న నాయకులు

భువనగిరి అర్బన్, మార్చి 22: పట్టణ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బాబూ జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో శాలి వాహన చక్రవర్తి జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఆయన చిత్ర పటానికి కుమ్మరి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో సంఘం పట్టణాధ్యక్షుడు తాడూరి అంజయ్య, గౌరవాధ్యక్షుడు తాడూరి చంద్రయ్య, నాయకులు భిక్షపతి, నర్సింహ, కృష్ణ, మరికొండ కృష్ణ, అంజయ్య, వడిచర్ల కృష్ణ పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

తుర్కపల్లి,మార్చి 22 : మండ లంలోని గంధమల్ల ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటీ చైర్‌ప ర్సన్‌గా చెక్కల భాగ్యమ్మ ఎన్ని కయ్యారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎల్లయ్య, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ కనకయ్య, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ భాగ్యమ్మను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆటో పల్టీ.. ఇద్దరికి గాయాలు

వలిగొండ, మార్చి 22: ఆటో పల్టీకొట్ట డంతో.. ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసు కుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండకు చెందిన చంద్రతార, మైసమ్మ మండలంలోని మొగిలిపాక గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లారు. ఆటోలో తిరిగి వస్తుండగా మల్లేపల్లి గ్రామ సమీపంలో ఆటో అదుపు తప్పి పల్టీ కొట్ట డంతో వీరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థాని కులు 108 ద్వారా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

ఆలేరు రూరల్, మార్చి 22 : పశుసంవ ర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మంత పురి గ్రామంలో శుక్రవారం పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేశారు. జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి సదానందం కార్యక్ర మాన్ని ప్రారంభించి మాట్లాడారు. పశువు లకు వచ్చే సీజనల్ వ్యాధులపై రైతులు జాగ్రత్త వహించాలని సూచించారు. పశు వుల్లో అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్య సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి చైతన్య, నవీన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

30న మత్స్యగిరి ఆలయ హుండీల లెక్కింపు

వలిగొండ, మార్చి 22: మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(వేముల కొండ గుట్ట) హుండీలను ఈ నెల 30న లెక్కించ నున్నట్లు దేవస్థానం కార్యనిర్వా హణ అధికారి మోహన్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు హాజరు కావాలని సూచించారు.

రేపటి నుంచి రంగనాథ ఆలయ బ్రహ్మోత్సవాలు

బొమ్మలరామారం, మార్చి 22 : ఈ నెల 24 నుంచి 27 వరకు మండలంలోని మర్యాల గ్రామంలోని రంగనాథ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించ నున్నట్లు మాజీ సర్పంచ్ కుర్మిండ్ల దామోద ర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మర్యాల గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. అత్యంత వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్స వాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవా లకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పి స్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట వరకాంత్ గౌడ్, తోట వెంకటేశ్ ఉన్నారు.

ఉగాదిన రాష్ట్రస్థాయి పద్య, వచన కవితల పోటీలు

చౌటుప్పల్, మార్చి 22 : ఉగాది పండుగ సందర్భంగా స్థానిక విరాట్ సేవా సంస్థ ఆధ్వ ర్యంలో 'అవని-అమ్మ' అంశంపై రాష్ట్ర స్థాయి పద్య, వచన కవితల పోటీలు నిర్వహి స్తున్నట్లు సంస్థ ప్రతినిధి రాచకొండ భాస్క రాచార్యులు శుక్రవారం ఒక పత్రిక ప్రకట నలో తెలిపారు. రాచకొండ ఆనంతాచార్య జ్ఞాపకార్థం నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొన దలచుకున్న కవులు, విద్యార్థులు తమ కవిత లను డీటీపీ చేయించి ఏప్రిల్ 5వ తేదీ వరకు సంస్థకు అందేలా పంపాలని సూచించారు. విజేతలకు ఉగాది పండుగ రోజున పురస్కా రంతో పాటు నగదు పారితోషికం అందిస్తా మని తెలిపారు. వివరాలకు సెల్ 984817 5503ను సంప్రదించాలని కోరారు.

'వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలి'

మోత్కూరు, మార్చి 22 : మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు తమ ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోవా లని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ శుక్ర వారం ఒక ప్రకటనలో సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ తేదీ ఈ నెల 31తో ముగు స్తుందని, ఆ తర్వాత 25 శాతం అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని పేర్కొ న్నారు. వ్యాపార లైసెన్స్‌దారులు రెన్యూవల్ చేసుకొని పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

దేవనాయకుల మర్రి ఆలయ హుండీ ఆదాయం రూ.1.34 లక్షలు

యాదగిరిగుట్ట, మార్చి22: మండలం లోని మల్లాపురంలో గల దేవనాయకుల మర్రి ఆలయ హుండీని శుక్రవారం లెక్కిం చారు. ఆలయంలోని గర్భాలయం, ముత్యా లమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన రెండు హుండీలను లెక్కించామని, 7 నెలల 20 రోజులకు రూ.1,34,476 ఆదాయం సమ కూరిందని దేవదాయశాఖ డివిజన్ పరిశీలకు రాలు బి. సుమతి తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ విజయసింహారెడ్డి, సర్వేయర్ దేవ, పంచాయతీ కార్యదర్శి ఉమేశ్, పోలీసు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు

భువనగిరి కోర్టు ఆవరణలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

- ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తులు

భువనగిరి అర్బన్, మార్చి 22: భువనగిరి కోర్టు ఆవరణలో దివీస్ ల్యాబొరేటరీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను, జిల్లా బార్ అసోసియేషన్ భవనాన్ని హైకోర్టు జడ్జీలు కె.శరత్, కె.లక్ష్మణ్, సుమన్ కళ్యాణ్ శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయడంతో వేసవిలో ప్రజల దాహార్తి తీరు తుందని పేర్కొన్నారు. ప్లాంట్ ఏర్పాటు చేసిన కంపెనీ నిర్వాహకులను అభినందిం చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కె.జయరాజు, కలెక్టర్ హనుమంతు కె.జెండగే, డీసీపీ రాజేశ్‌చంద్ర, న్యాయమూ ర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ కమిటీ కార్యాలయం ప్రారంభించి పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సీజ్ అయిన నగదు గ్రీవెన్స్ కమిటీ ద్వారా పొందవచ్చు : సూర్యాపేట కలెక్టర్

సూర్యాపేట, మార్చి 22 : ఎన్నికల నేప థ్యంలో సీజ్ అయిన నగదు విడుదల కోసం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేశా మని, సరైన ఆదారాలతో నగదు తిరిగి పొందవచ్చని సూర్యాపేట జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు. కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కమిటీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారం భించి మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఒక వ్యక్తి రూ. 50 వేలలోపు నగదు మాత్రమే వెంట తీసుకెళ్లేందుకు అనుమతి ఉందన్నారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకు పోవద్దని సూచించారు. నిబంధనలు అతిక్ర మించి ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే వాటిని సీజ్ చేసి జిల్లా ట్రెజరీలో జమ చేస్తా మన్నారు. పది లక్షల రూపాయలకు పైగా నగదు పట్టుబడితే ఆదాయపు పన్ను శాఖకు అప్పగిస్తారని తెలిపారు. అకౌంట్ పాస్‌బుక్, ఏటీఎం చిట్టి, వస్తువులు, ధాన్యం విక్రయ నగదు సంబంధిత బిల్లులు, లావాదేవీల వివరాలు చూపిం చాల్సి ఉంటుందన్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఇన్‌చార్జిగా జిల్లా పరిషత్ సీఈఓ అప్పారావును నియమించామని, ఆయన ఫోన్ నంబర్ 8374566222లో సంప్రదిం చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్‌డీఓ మధుసూద న్‌రాజు, జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, ఏఓ సుదర్శన్‌రెడ్డి , శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

నేత కార్మికులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



చేనేత కార్మికుల సమస్యలపై ఏడీకి వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 22 : చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించ కుండా కాంగ్రెస్ ప్రభుత్వం వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని నారాయణ పురం నేత కార్మిక సంఘం అధ్యక్షుడు చెరు పల్లి లక్ష్మయ్య అన్నారు. మండలంలో చేనేత కార్మికుల ఇబ్బందులు తీర్చాలని కోరుతూ శుక్రవారం భువనగిరి జౌళిశాఖ ఏడీని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత కార్మికులను ఆదుకునేందుకు గత ప్రభుత్వం త్రిఫ్ట్, చేనేత బీమా, చేనేత మిత్ర వంటి పథకాలను అమలు చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పథకాలన్నీ నిలిపి వేసి నేత కార్మికుల పొట్ట కోడుతుంద న్నారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకా లను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సింగం కృష్ణ, విడం సాయి కిశోర్, కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు అనంతరెడ్డి

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

వలిగొండ, మార్చి 22: మండలంలోని అర్రూరు గ్రామానికి చెందిన చిలకమర్రి శ్రీని వాసచారి అనారోగ్యంతో బాధపడుతు న్నాడు. వైద్య సాయం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 34 వేలు మంజూరయ్యాయి. సదరు చెక్కును శుక్ర వారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి బాధితుడికి అందిం చారు. కార్యక్రమంలో నాయకులు బండారు నర్సింహారెడ్డి, బుర్ర నర్సింహ, సురేశ్, సుంకిశాల పరమేశ్, కొడితాల కరు ణాకర్, దామెర అంజయ్య, బత్తిని వెంక టేశం, కేదారి నరేశ్, రెబ్బ నరేశ్, పులగం స్వామి పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

భువనగిరి కలెక్టరేట్, మార్చి 22 : పట్టణ పరిధిలోని రాయగిరి గ్రామానికి చెందిన దొమ్మాటి శంకర్ (48) గురువారం పురు గుల మందు తాగగా.. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొమ్మాటి శంకర్ భార్య ఐదేండ్ల క్రితం చని పోయింది. అతడికి కొడుకు కూతురు ఉన్నారు. భార్య మృతి చెందినప్పటి నుంచి తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడు. గురు వారం ఉదయం గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద పురుగుల మందు తాగి అపస్మా రక స్థితిలో పడిపోయి ఉండగా గ్రామస్తులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆస్ప త్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.